


# అసలు సూర్య కళ్లల్లో ఉన్న మ్యాజిక్ ఏంటీ?



: సూర్య..కోలీవుడ్, టాలీవుడ్ ప్రేక్షకుల్లో ప్రత్యేక స్థానాన్ని సొంతం చేసుకున్న హీరో ఆయన. వివాదాలకు దూరంగా ఉంటూ సినిమానే లోకంగా విభిన్నమైన పాత్రలు, సినిమాలతో జయాపజయాలకు భిన్నంగా కెరీర్‌ని కొనసాగిస్తున్నారు. కొత్త తరహా సినిమాలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిన హీరో సూర్య 'కంగువా'తో భారీ డిజాస్టర్‌ని ఎదుర్కొన్న విషయం తెలిసిందే. ఈ మూవీ ఫ్లాప్‌తో కొంత నిరాశకు గురైన ఆయన ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ విభిన్నమైన ప్రాజెక్టలలో నటిస్తున్నారు. తెలుగులో ఏం చేస్తుందో.. కార్తీక్ సుబ్బరాజ్ డైరెక్షన్‌లో 'రెట్రో', ఆర్.జె.బాలాజీ దర్శకత్వంలో డ్రీమ్ వారియర్ పిక్చర్స్ నిర్మిస్తున్న క్రేజీ ప్రాజెక్ట్‌తో పాటు వెట్టరిమారన్ డైరెక్షన్‌లో 'వడివాసల్' మూవీ చేస్తున్నారు. ఇందులో వెట్రిమారన్ 'వడివాసల్' ప్రీ ప్రొడక్షన్ దశలో ఉండగా ఆర్.జె. బాలాజీ రూపొందిస్తున్న క్రేజీ ప్రాజెక్ట్ పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉంది. ఇక కార్తీక్ సుబ్బరాజ్ రూపొందిస్తున్న 'రెట్రో' మూవీ అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని రిలీజ్‌కు రెడీ అవుతోంది. రొమాంటిక్ యాక్షన్ డ్రామాగా రూపొందుతున్న ఈ మూవీ మే 1న తమిళంతో పాటు తెలుగులోనూ భారీ స్థాయిలో రిలీజ్ కాబోతోంది. ఇందులో సూర్యకు జోడీగా బుట్టబొమ్మ పూజా హెగ్డే హీరోయిన్‌గా నటిస్తోంది. అంతే కాకుండా శ్రియ ఇందులోని ఓ స్పెషల్ సాంగ్‌లో మెరవబోతోంది. సినిమా రిలీజ్‌కు సమయం దగ్గరపడుతున్న నేపథ్యంలో ఈ మూవీ ప్రమోషన్స్‌ని తెలుగులో పూజా హెగ్డేతో టీమ్ మొదలు పెట్టింది. ఈ సందర్భంగా సోషల్ మీడియాపై ఆసక్తికర వ్యాఖ్యలు చేసిన పూజా హెగ్డే హీరో సూర్య కళ్లల్లో ఉన్న మ్యాజిక్ గురించి మాట్లాడి ఆశ్చర్యపరిచింది 'సూర్య కళ్లల్లో ఏదో సూపర్ పవర్ ఉంది. అంతే కాకుండా ఆయన కళ్లల్లో వెయ్యికి పైగా ఎక్స్‌ప్రెషన్స్ ఉన్నాయి. ఒక్కోసారి అర్థం చేసుకోవడం చాలా కష్టంగా ఉంటుంది. కానీ ఒక్కో సారి చాలా ఈజీగా ఉంటుంది. ప్రతి షాట్‌కు ఆయన ఒరిజినల్‌గా, చాలా నిజాయితీగా నటిస్తారు. అది ఆయనతో కలిసి నటించే వాళ్లకు చాలా సౌకర్యవంతంగా ఉంటుంది. మీ సీక్రెట్ ఏంటీ? ఇన్నేళ్లుగా అదే ఫిజిక్‌ని మెయింటైన్ చేస్తూ కళ్లతో ఎలా మ్యాజిక్ చేస్తున్నారు? అని సూర్యని అడిగాను. అయితే ఆయన ఆ రహస్యం ఏంటన్నది చెప్పలేదు' అని తెలిపింది బుట్టబొమ్మ.

# స్టార్ బాయ్‌కి అది బిగ్ ఛాలెంజ్‌గా మారిందిగా!

తెలుగు ప్రేక్షకులు రొటీన్ సినిమాలని అంగీకరించడం లేదు. కోవిడ్ తరువాత నుంచి ప్రేక్షకుల్లో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకున్న విషయం తలిసిందే. ప్రపంచ సినిమాపై పట్టు సాధించడం, ఓటీటీల్లో వివిధ భాషలకు సంబంధించిన సినిమాలు, కొత్త తరహా కథలు చూడటంతో రొటీన్ కథలతో వచ్చే మూవీస్‌ని నిర్దాక్షిణ్యంగా తిరస్కరిస్తున్నారు. దీంతో మన వాళ్లు కొత్త కాన్సెప్ట్‌లకే పట్టంకడుతున్నారు. ప్రేక్షకులు ఇంత క్లారిటీతో ఉంటే స్టార్ బాయ్ సిద్ధూ మాత్రం ఇందుకు భిన్నంగా అడుగులు వేస్తున్నాడు. చాలా రోజుల తరువాత 'డీజె టిల్లు' మూవీతో బ్లాక్ బస్టర్ హిట్‌ని సొంతం చేసుకుని స్టార్ బాయ్‌గా మారిన సిద్ధూ పాపులర్ అయిన టిల్లుని మర్చిపోవడం లేదు. ప్రతి సినిమాకు అదే క్యారెక్టర్‌ని ఫాలో అవుతుండటం పలువురిని షాక్ కు గురి చేస్తోంది. 'డీజె' టిల్లు' తరువాత సీక్వెల్ అంటూ చేసిన 'టిల్లు స్వేర్' ఫరవాలేదు అనిపించింది. పెద్దగా కథ లేకుండా టిల్లు క్యారెక్టర్‌తో మ్యాజిక్ చేయాలని ప్రయత్నించాడు కానీ ఆ స్థాయిలో మాత్రం ప్రేక్షకుల్ని ఆకట్టుకోలేకపోయాడు. ఆ విషయాన్ని గ్రహించలేకపోయిన సిద్ధూ మరోసారి హిట్ కోసం టిల్లు క్యారెక్టర్‌నే నమ్ముకుని 'జాక్' సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చాడు. బొమ్మరిల్లు భాస్కర్ డైరెక్ట్ చేసిన ఈ మూవీ స్పై యాక్షన్ కామెడీగా రూపొందింది. స్పై థిల్లర్‌ని తన చేతివాటంతో కంగాళీ చేసిన సిద్ధూ ఫైనల్ అవుట్ పుట్ వచ్చే సరికి సగం వండేసి వదిలిన వంటకంగా మార్చడంతో ప్రేక్షకులు ఈ ప్రాజెక్ట్‌కు షాక్ ఇచ్చారు. రీసెంట్‌గా విడుదలైన ఈ సినిమా ప్రేక్షకుల్ని ఏమాత్రం ఎట్రాక్ట్ చేయలేక బాక్సాఫీస్ వద్ద బోల్తాకొట్టేసి సిద్ధూకు షాక్ ఇచ్చింది. ఈ సినిమా ఫలితంతో అయినా టిల్లు ఫీవర్‌ని వీడి కొత్త తరహా పాత్రతో ప్రేక్షకుల



ముందుకు రావడం తప్ప వేరే గత్యంతరం లేదనే సంకేతాల్ని అందించింది. ఈ మూవీ తరువాత సిద్ధూ జొన్నలగడ్డ నటిస్తున్న మూవీ 'తెలుసు కదా'. కాస్ట్యూమ్స్ డిజైనర్ నీరజ కోన ఈ మూవీ ద్వారా డైరెక్టర్‌గా పరిచయం అవుతోంది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మిస్తున్న ఈ ప్రాజెక్ట్ రెగ్యులర్ షూటింగ్ గత ఏడాది ఆగస్టు లో మొదలైంది. ఫస్ట్ లుక్ పోస్టర్‌ని బట్టి చూస్తుంటే 90వ దశకం నేపథ్యంలో ఈ సినిమా సాగుతుందని తెలుస్తోంది. ఈ సినిమా ఇప్పుడు స్టార్ బాయ్ సిద్ధూకు బిగ్ ఛాలెంజ్‌గా మారింది. టిల్లు ఫ్లేవర్ లేకుండా హిట్ కొడతాడా? లేక మళ్లీ అదే ఫార్ములాని నమ్ముకుని కెరీర్‌ని ఇబ్బందుల్లోకి నెట్టుకుంటాడా? అన్నది తెలియాలంటే సినిమా విడుదల వరకు వేచి చూడాల్సిందే.


# జర్మనీ అమ్మాయితో ప్రేమలో సూపర్‌స్టార్ కొడుకు!



అతడు సూపర్‌స్టార్ నటవారసుడు. తలుచుకుంటే పాన్ ఇండియన్ సినిమాలు చేయగలడు. అతడి కోసం వందల కోట్లు పెట్టే నిర్మాతలు అందుబాటులో ఉన్నారు. కానీ అతడి వైఖరి పూర్తిగా భిన్నమైనది. తాను ఇండస్ట్రీని ఏలే ఒక పెద్ద సూపర్ స్టార్ కొడుకుని అనే గర్వం కానీ, లెగసీని ముందుకు నడిపించాలనే ఆశ కానీ అతడికి లేవు. ఉన్న జీవితాన్ని నచ్చినట్టు గడపాలి. అనవసర ఒత్తిళ్లకు దూరంగా మనసుకు తోచింది మాత్రమే చేయాలిపొలానికి వెళతాడు. పైరగాలి పీలుస్తాడు. మేకల్ని మేపుతాడు. నగర జీవనానికి ఒడిదుడుకులకు దూరంగా ఉంటాడు. వీలున్నంతవరకూ ఎక్కువగా ప్రయాణిస్తాడు. సంగీతాన్ని ఆస్వాధిస్తాడు. రచనలు చేయడానికి పూనుకుంటాడు. ఇప్పటివరకూ ఏ సినీపరిశ్రమలో ఇలాంటి నటవారసుడిని చూడలేం. టాలీవుడ్ లో అగ్ర హీరోల కొడుకులు హీరోలే.. విలన్లు, కమెడియన్ల కొడుకులు కూడా హీరోలే. హీరో అయితే ఇండస్ట్రీని ఏలేయొచ్చని ఆశ. కానీ ఈ స్టార్ హీరో కొడుక్కి అలాంటి ఆలోచనలేవీ లేవు. అందుకే అప్పుడప్పుడు గెస్టులా అడపాదడపా సినిమాలు చేస్తున్నాడు తప్ప పూర్తి స్థాయిలో స్టార్ అవ్వాలని అనుకోవడం లేదు. అసలింతకీ ఇలాంటి భిన్నమైన హీరో ఎవరు? అంటే.. మలయాళ సూపర్ స్టార్ మోహన్ లాల్ కుమారుడు ప్రణవ్ మోహన్ లాల్. ఇప్పుడు అతడి గురించి ఓ కొత్త విషయం తెలిసింది. అతడు కొన్నేళ్లుగా మలయాళ స్టార్ డైరెక్టర్ ప్రియదర్శన్ కుమార్తె కళ్యాణి ప్రియదర్శన్ తో ప్రేమలో ఉన్నాడని ప్రచారం సాగుతోంది. ఈ జంట కలిసి హృదయం అనే చిత్రంలో నటించారు. ఆ తర్వాత ప్రణవ్ సినిమాలు ఎక్కువగా చేయడం లేదు. తదుపరి ఆది అనే చిత్రంతో అభిమానుల ముందుకు రాబోతున్నాడు. తండ్రిలా ప్రతిభావంతుడే అయినా కానీ అతడి ఆసక్తులు వేరుగా ఉన్నాయి. ఇంతలోనే ప్రణవ్ గురించి వేడెక్కించే మరో ఆసక్తికర విషయం తెలిసింది. అతడు కళ్యాణి ప్రియదర్శన్ ని ప్రేమించడం లేదు. ఆ ఇద్దరూ అన్నా చెల్లెళ్ల తరహా. ఈ విషయాన్ని ఫిలింమేకర్ అలెప్పీ అష్రాఫ్ మాతృభూమి వెబ్ సైట్ కి చెప్పారు. లిస్సీ అనే నటి ద్వారా మరో విషయం తెలిసిందని అతడు కన్ఫామ్ చేసాడు. ప్రణవ్ ప్రస్తుతం ఓ జర్మనీ అమ్మాయితో నిండా ప్రేమలో ఉన్నాడు.. అయితే ఈ విషయాన్ని అధికారికంగా అతడే ధృవీకరించాల్సి ఉంది.

# కేజీఎఫ్ బ్యూటీ ఈసారి గట్టిగా కొట్టాల్సిందే!


కేజీఎఫ్ మూవీతో సినీ ఇండస్ట్రీకి శ్రీనిధి శెట్టి హీరోయిన్ గా పరిచయమైన విషయం తెలిసిందే. బీటెక్ చదివిన అమ్మడు.. కొంతకాలంపాటు జాబ్ చేసి రిజైన్ చేసింది. ఆ తర్వాత మోడల్ గా కెరీర్ స్టార్ట్ చేసి.. పలు యాడ్స్ లో అలరించిందనే చెప్పాలి. అదే సమయంలో మిస్ కర్ణాటక, మిస్ సూపర్ నేషనల్ సహా పలు టైటిల్స్ ను దక్కించుకుంది.అప్పుడే ఆమె పిక్స్ చూసిన డైరెక్టర్ ప్రశాంత్ నీల్.. ఆడిషన్స్ కు పిలిచారు. ఆ తర్వాత హీరోయిన్ గా సెలెక్ట్ చేశారు. అయితే ప్రశాంత్ నీల్, రాకింగ్ స్టార్ యష్ కాంబినేషన్ లో వచ్చిన కేజీఎఫ్ సిరీస్ చిత్రాలు ఎలాంటి హిట్ అయ్యాయో స్పెషల్ గా చెప్పనక్కర్లేదు. ఆ రెండు సినిమాల్లోనూ హీరోయిన్ గా శ్రీనిధి శెట్టినే యాక్ట్ చేసింది. రెండు సినిమాలకు గాను ఏడేళ్లపాటు కేటాయించిన శ్రీనిధి.. ఓ రేంజ్ లో పాపులారిటీ సొంతం చేసుకుంది. స్టార్ డామ్ కూడా దక్కించుకున్నా దాన్ని కాపాడుకోలేకపోయిందనే చెప్పాలి. కేజీఎఫ్ సినిమా తర్వాత విక్రమ్ చియాన్ మూవీ కోబ్రాలో ఆమె నటించగా, ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద ఫ్లాప్ గా మారింది. దీంతో అమ్మడికి అవకాశాలు తగ్గిపోయాయి. రెండు ఇండస్ట్రీ హిట్స్ కొట్టినా.. ఆమె ఇంటి తలుపును ఛాన్స్ లు తట్టలేదు. ఆ తర్వాత స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ మూవీ తెలుసు కదాలో హీరోయిన్ గా సెలెక్ట్ అయింది. నీరజ కోన దర్శకత్వం వహిస్తున్న ఆ సినిమాతో టాలీవుడ్ డెబ్యూ ఇచ్చేందుకు సిద్ధమైంది అమ్మడు. ప్రస్తుతం షూటింగ్ జరుగుతుండగా,.. ఇంకా రిలీజ్ డేట్ అనౌన్స్ చేయలేదు. అయితే తెలుసు కదా కన్నా ముందే హిట్ -3 మూవీతో టాలీవుడ్ లో సందడి చేయనుంది. నేచురల్ స్టార్ నాని, శైలేష్ కొలను కాంబినేషన్ లో రూపొందుతున్న ఆ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఆడియన్స్ లో ఓ రేంజ్ లో హోప్స్ ఉన్నాయి. దీంతో మూవీ హిట్ అవుతుందని అంచనా వేస్తున్నారు. అయితే హిట్-3లో శ్రీనిధికి మంచి ప్రాధాన్యం ఉన్న రోల్ దక్కి.. మూవీ బ్లాక్ బస్టర్ విజయం సాధిస్తే ఆమె కెరీర్ స్వింగ్ లోకి వెళ్లే అవకాశాలు ఫుల్ గా ఉన్నాయి. తెలుగులో వరుస ఛాన్స్ లు అందుకునే స్కోప్ కూడా ఉంది.





# ఆ క్యారెక్టర్లకు ఇకపై స్టార్ డైరెక్టర్ గుడ్ బై

ఎ పవర్‌స్టార్ పవన్ కల్యాణ్ హీరోగా నటించిన 'ఖుషీ' తెలుగులో ఏ స్థాయి సంచనలం సృష్టించిందో అందరికి తెలిసిందే. పవన్‌కు స్టార్‌డమ్‌ని తెచ్చిపెట్టిన ఈ మూవీని తమిళ దర్శకుడు ఎస్.జె.సూర్య తెరకెక్కించారు. తమిళంలో విజయ్‌తో, తెలుగులో పవన్‌కల్యాణ్‌తో తెరకెక్కించి రెండు భాషల్లోనూ సంచలనం సృష్టించారు. దర్శకుడిగా ప్రత్యేకమైన గుర్తింపుని సొంతం చేసుకున్న ఎస్.జె.సూర్య 'న్యూ' సినిమాతో హీరోగా కూడా మారి సంచలనం సృష్టించారు. రిలీజ్ ప్లాన్ సెట్టయినట్లే.. హీరోగా వరుస సినిమాల్లో నటిస్తూనే దర్శకుడిగానూ సక్సెస్‌లను సొంతం చేసుకున్నారు. అయితే ఇటీవల డైరెక్షన్‌కు బ్రేక్ ఇచ్చి నటుడిగా కొనసాగుతూ వరుస క్రేజీ ప్రాజెక్ట్‌లో నటిస్తున్నారు. మహేష్‌బాబు నటించిన 'స్పైడర్ మూవీతో విలన్ క్యారెక్టర్లకు తెరలేపిన ఎస్.జె. సూర్య సైకో పాథ్ క్యారెక్టర్లకు, రూత్‌లెస్ కాప్ పాత్రలకు కేరాఫ్ అడ్రస్‌గా మారారు. ఆయన చేసిన క్యారెక్టర్ల కారణంగా చాలా వరకు సినిమాలు ప్రేక్షకులని ఎట్రాక్ట్ చేసి సక్సెస్‌లో కీలక పాత్ర పోషించాయి.అయితే ఇకపై ఎస్.జె. సూర్య విలన్ క్యారెక్టర్స్‌కు గుడ్‌బై చెప్పాలనుకుంటున్నారట. ఇండియన్ 3, లవ్ ఇన్యూరెన్స్ కంపనీ, సర్దార్ 2 వంటి క్రేజీ ప్రాజెక్టలలో విలన్‌గా నటిస్తున్న ఎస్.జె.సూర్య ఇకపై విలన్ క్యారెక్టర్లకు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నారట. ఇందులో భాగంగానే టాలీవుడ్ నుంచి వచ్చిన క్రేజీ ఆఫర్లని సూర్య రిజెక్ట్ చేసినరట్టుగా ఇన్ సైడ్ టాక్. త్వరలోనే మళ్లీ మెగా ఫోన్ పట్టి మరోసారి డైరెక్టర్‌గా బిజీ కావాలనుకుంటున్నాడట. ప్రస్తుతం ఎస్.జె. సూర్య 'కిల్లర్' మూవీని తెరకెక్కించే ప్రయత్నాల్లో ఉన్నారు. ఇది ఆయన డ్రీమ్ ప్రాజెక్ట్ అని, దీన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కించనున్నారని కోలీవుడ్ వర్గాల్లో వినిపిస్తోంది. సూర్య విలన్‌గా స్పైడర్, మెర్సల్, మానాడు, రాయన్, మార్క్ ఆంటోనీ, గేమ్ ఛేంజర్, సరిపోదా శనివారం చిత్రాల్లో నటించారు. వీటిలో



స్పైడర్, రాయన్, సరిపోదా శనివారం సినిమాల్లో ఎస్.జె. సూర్య క్యాక్టర్ హైలైట్‌గా నిలవడం తెలిసిందే. ఒక విధంగా చెప్పాలంటే ఎస్.జె. సూర్య క్యారెక్టర్ కారణంగానే ఈ సినిమాలు హైలైట్ అయ్యాయి. అలా తనదైన మార్కు విలనీతో అదరగొట్టిన ఎస్.జె. సూర్య ఉన్నట్టుండి ఇలా విలన్ క్యారెక్టర్లకు గుడ్‌బై చెప్పడం ఏమీ బాగాలేదని ఆయన అభిమానులు ఫీలవుతున్నారు.

